విలేఖరులు కావలెను
9700959506
9701222628

www.telugujyothidaily.com
www.epaperteluguјyothidaily.com
RNI.TEL/TG/2025/06142406/1315

# తెలుగు జ్యోతి

జాతీయ దిన పత్రిక
అనుక్షణం జనం కోసం

PUBLISHED FROM : HYDERABAD,CIRCULATED TO HYDERABAD,WARANGAL,NALGONDA,KHAMMAM,RANGAREDDY,KARIMNAGAR,AMARAVATHI,KADAPA

సంపుటి:01 సంచిక:117 పేజీలు : 04 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మంగళవారం 12-08-2025 వెల రూ.4.00




# ఢిల్లీలో హై టెన్షన్

## రాహుల్ గాంధీ అరెస్ట్

2 లో

> ”
>
> “వాస్తవం ఏమిటంటే వారు మాట్లాడరు. కానీ నిజం దేశం ముందు ఉంది. ఇది రాజకీయ పోరాటం కాదు. ఇది రాజ్యాంగాన్ని కాపాడడం కోసం చేస్తున్న పోరాటం. ఒక మనిషికి ఒక ఓటు కోసం చేస్తున్న పోరాటం. మాకు శుభ్రమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా కావాలి.”
>
> - రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ఎంపీ

**ఈసీ కార్యాలయానికి కూటమి ఎంపీల ర్యాలీ**

**అడ్డుకున్న పోలీసులు.. ఖర్గే, అఖిలేశ్ యాదవ్ సహా పలువురి అరెస్ట్**

**ప్రత్యేక బస్సుల్లో పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు**

**తెలుగు జ్యోతి,డెస్క్:**బిహార్‌లో చేపట్టిన (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి నేతలు పార్లమెంట్ నుంచి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని, ఇకనైనా ఓట్ల చోరీ




# ప్రభుత్వం అసమర్థత బయటపడింది

**కాగ్ నివేదికతో రేవంత్ ప్రభుత్వ అసమర్థత మరోసారి బయటపడింది**

**రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారింది**

**నిధులు ఎటు పోతున్నాయి?**

**మాజీ మంత్రి కేటీఆర్**

2 లో

**తెలుగుజ్యోతి,హైదరాబాద్:**కాంగ్రెస్ పాలనలో తెలంగాణ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆరోపణలు చేశారు. ఆరు గ్యారంటీల అమలు సంగతేమో కాని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మాత్రం

## రేవంత్ పై దాఖలైన అట్రాసిటీ కేసులో

**పిటీషనర్‌కు సుప్రీం చురకలు**



**తెలుగుజ్యోతి,హైదరాబాద్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు దాఖలు చేసిన పిటీషనర్ పెద్దిరాజుపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. హైకోర్టు న్యాయమూర్తి మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటీషనర్ పెద్దిరాజును హెచ్చరించింది.రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో కొట్టేసింది తెలంగాణ హైకోర్టు. ఆ కేసును నాగ్‌పూర్ బెంచ్‌కి బదిలీ చేయాలని సుప్రీంలో ట్రాన్స్‌ఫర్ పిటీషన్ దాఖలు చేశారు పెద్దిరాజు. హైకోర్టు న్యాయమూర్తిపైనా అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు పిటీషనర్ పెద్ది రాజు. పిటీషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజులపై ఆగ్రహం వ్యక్తం చేసింది సుప్రీం ధర్మాసనం. హైకోర్టు న్యాయమూర్తి మౌసమి భట్టాచార్యకు వెంటనే క్షమాపణలు చెప్పాలని సీజేఐ బీఆర్ గవాయ్ ధర్మాసనం తెలిపింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది.

## తెలంగాణలో నేడు భారీ వర్షాలు

2 లో



**తెలుగు జ్యోతి,డెస్క్:**పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలుండటంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ నెల 13వ తేదీ నుంచి 16 వరకు అతి భారీ వర్షాలు కురవనున్నాయి. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి, వికారాబాద్, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి.

## సీఎం పదవిని ఆశించాను

**డిప్యూటీ సీఎం పదవితో సంతోషంగా ఉన్నానని వెల్లడి**

**కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని మాట ఇచ్చింది నిజమేనన్న భట్టి**

**ముఖ్యమంత్రి పదవిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు**

2 లో



**తెలుగు జ్యోతి,డెస్క్:**తాను ముఖ్యమంత్రి పదవిని ఆశించిన మాట నిజమేనని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సీఎల్పీ లీడర్ గా ఉన్న తాను సీఎం పదవిని ఆశించానని చెప్పారు. కానీ, పార్టీ హైకమాండ్ తనకు డిప్యూటీ సీఎం

## అది వారికి పరిపాటే

**అమెరికా గడ్డపై నుంచి భారత్‌కు పాక్ ఆర్మీ చీఫ్ అణు హెచ్చరికలు**

**మాతో పాటు సగం ప్రపంచాన్ని నాశనం చేస్తామన్న అసిమ్ మునీర్**

**ఇది పాకిస్థాన్‌కు పరిపాటేనని, బాధ్యతారహిత చర్య అని వ్యాఖ్య**

**ఇలాంటి బెదిరింపులకు భయపడబోమని స్పష్టం చేసిన భారత్**

2 లో





## రేవంత్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట

**తెలుగు జ్యోతి,డెస్క్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2019 అక్టోబర్ లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పరిధిలో ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించారంటూ రేవంత్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, ఆ కేసును కొట్టివేయాలని రేవంత్ రెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో రేవంత్ పిటిషన్ పై ధర్మాసనం పలుమార్లు విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలను విన్న హైకోర్టు కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

www.telugujyothinews.com R NO.TS - 09 - 0116198
@telugujyothinews
తెలుగు జ్యోతి
జాతీయ దిన పత్రిక
అనుక్షణం జనం కోసం



# ప్రభుత్వం

## అసమర్ధత బయటపడింది

**మొదటి పేజీ తరువాయి**

కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీగా ఖతం పట్టించిందని విమర్శించారు. కాగ్ నివేదికతో రేవంత్ ప్రభుత్వ అసమర్ధత మరోసారి బయటపడిందని ఎద్దేవా చేశారు.సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు మాజీ మంత్రి కేటీఆర్.ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయకుండా, ఒక్క ప్రాజెక్టు కట్టకుండా, విద్యార్థులకు మంచి భోజనం పెట్టకుండా అప్పులతో ఏం చేస్తున్నారో కాంగ్రెస్ ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారిందని విమర్శించారు మాజీ మంత్రి కేటీఆర్.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తలకిందులైందని కేటీఆర్ ఆరోపించారు. కాగ్ నివేదిక ప్రకారం, రాష్ట్ర ఆదాయం పడిపోవటంతో పాటు అప్పులు భారీగా పెరిగాయని ఆక్షేపించారు. మిగులు బడ్జెట్‌తో ప్రారంభమైన తెలంగాణ, ఇప్పుడు రూ.10,583 కోట్ల రెవెన్యూ లోటును ఎదుర్కోవడం కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనమని ధ్వజమెత్తారు. పన్నేతర ఆదాయం కూడా దారుణంగా పడిపోయిందని, బడ్జెట్‌లో అంచనా వేసిన దానిలో కేవలం 3.37 శాతం మాత్రమే వసూలు అయిందని విమర్శించారు మాజీ మంత్రి కేటీఆర్.అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి ప్రతీ రోజూ అప్పు చేస్తున్న రేవంత్ ప్రభుత్వం ఈ సంవత్సరంలో ఇప్పటికే రూ. 20,266 కోట్లు అప్పుగా తీసుకుందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. వార్షిక లక్ష్యంలో ఇది 37.5 శాతమని ఆక్షేపించారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఆటో-పైలట్‌లో ఉందని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు ఈ పరిస్థితిపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి ఈ ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళిక ఉందో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.

# సీఎం పదవిని ఆశించాను

**మొదటి పేజీ తరువాయి**

పదవి ఇచ్చిందని... ఈ పదవితో తాను సంతోషంగానే ఉన్నానని తెలిపారు.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన మాట కూడా వాస్తవమేనని భట్టి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని... కాంగ్రెస్ దరిదాపుల్లోకి కూడా బీజేపీ, బీఆర్ఎస్ లు రాలేవని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నేతల మధ్య సఖ్యత లేదనే వార్తలపై ఆయన స్పందిస్తూ... పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రేణుకా చౌదరిలతో తనకు ఎలాంటి విభేదాలు లేవని చెప్పారు.

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు ఎలా కట్టాలో ఏపీ ప్రభుత్వానికి తెలిస్తే... ఆ ప్రాజెక్టును ఎలా ఆపాలో తమకు తెలుసని భట్టి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నివేదికను అసెంబ్లీలో పెడతామని... అవినీతికి పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో అసెంబ్లీ నిర్ణయిస్తుందని చెప్పారు.

# తెలంగాణలో నేడు భారీ వర్షాలు

**మొదటి పేజీ తరువాయి**

నేడు భారీ వర్షాలు :మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నాయి. మిగతా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడనున్నాయి. ఆదివారం నిర్మల్ జిల్లా అక్కాపూర్‌లో 11.05 సెంటీమీటర్లు, సూర్యాపేట జిల్లా ఫణిగిరిలో 8.93, ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో 7.28 సెంటీమీటర్లు, వరంగల్ జిల్లా దుగ్గొండిలో 6.70 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. అలాగే హైదరాబాద్‌తో పాటు నారాయణపేట, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి జిల్లాల్లోనూ అక్కడక్కడ భారీ వర్షాలు కురిశాయి.

వికారాబాద్ లో పలు ప్రాంతాలలో భారీ వర్షం : వికారాబాద్ నియోజకవర్గంలోని ధారూర్, నవాబుపేట, మోమిన్‌పేటలలో భారీ వర్షం కురవడంతో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పట్టణ సమీపంలోని సర్పన్‌పల్లి, శివసాగర్ ప్రాజెక్టులు అలుగులు పారాయి. భారీ వర్షం కురుస్తున్నందున గ్రామాల్లోని రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఎక్కడైనా పాడుబడ్డ ఇల్లు, భవనాలు ఉంటే ముందుగా గుర్తించి సురక్షిత ప్రాంతాల్లో ఉండేలా చూడాలన్నారు.

వర్షం కురుస్తున్నందున రైతులు పొలాల వద్ద ఉన్న కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటే అధికారులకు సమాచారం అందించాలన్నారు. తొందర పడి బాగు చేసేందుకు ప్రయత్నించి, ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. గోధుమగూడా రైల్వే వంతెన వద్ద వరద ఒకేసారి రావడంతో అటు ఇటుగా వెళ్లే గ్రామాల ప్రజలకు అంతరాయం ఏర్పడింది. నాగారం రైల్వే వంతెన కింద ఆటో నీటిలో ఇరుక్కుపోవడంతో స్థానికులు తాళ్లు కట్టి లాగారు. భారీ వర్షాల సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ మండల, జిల్లా అధికారులను అప్రమత్తం చేశారు.

భారీ వర్షానికి ఉగ్రరూపం దాల్చిన మూసీ నదీ : గత రెండు మూడు రోజులుగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షానికి మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం వద్ద ఉధృతంగా ప్రవహిస్తుంది. లో లెవల్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తుండటంతో వంతెనపై ఎవరూ ప్రయాణించకుండా పోలీసులు నిషేధాజ్ఞలు విధించారు. బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్‌లు ఏర్పాటు చేశారు. దీంతో వలిగొండ - భువనగిరి మండలాల్లోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

# రాహుల్ గాంధీ అరెస్ట్.. ఢిల్లీలో హైటెన్షన్

**మొదటి పేజీ తరువాయి**

జరగకుండా చూడాలని విపక్ష నేతలు డిమాండ్ చేశారు.బిహార్‌లో చేసిన ఓటర్ల జాబితా సవరణ (ఎస్‌ఐఆర్)ను నిరసిస్తూ చేపట్టిన ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, శరద్ పవార్ సహా ప్రతిపక్ష ఎంపీలు పాల్గొన్నారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద నిరసన ప్రారంభించే ముందు, వారంతా జాతీయ గీతాన్ని ఆలపించారు. అయితే ర్యాలీగా వెళ్తున్న వీళ్లను ట్రాన్స్‌పోర్ట్ భవన్ వద్ద పోలీసులు అడ్డగించారు. విపక్ష నేతల ర్యాలీకి ఎలాంటి అనుమతి లేదని ఢిల్లీ పోలీసులు చెప్పారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. 'ఎస్‌ఐఆర్', 'ఓట్ చోరీ' ప్లకార్డ్ లు, బ్యానర్లు పట్టుకొని విపక్ష నేతలు నినాదాలు చేశారు.

**పోలీసుల అదుపులో రాహుల్, ప్రియాంక గాంధీ**

నిరసన ర్యాలీకి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ, సంజయ్ రౌత్, సాగరికా ఘోస్ సహా పలువురు విపక్ష ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**బారికేడ్లు ఎక్కి నిరసన**

ఈ ర్యాలీలో పాల్గొన్నవారిలో టీఆర్ బాలు(డీఎంకే), సంజయ్ రౌత్ (శివసేన-యూబీటీ), డెరెక్ ఓబ్రియాన్ (టీఎంసీ), కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, అఖిలేశ్ యాదవ్ (సమాజ్ వాదీ) సహా ఆర్జేడీ, వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొన్నారు.టీఎంసీ ఎంపీలు మహువా మొయిత్రా, సుష్మితా సేన్, అఖిలేశ్ యాదవ్? బారికేడ్లను ఎక్కి ఎస్‌ఐఆర్‌ను వెనక్కు తీసుకోవాలని, ఓట్ల చోరీని అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ, పోస్టర్లు పట్టుకుని నినాదాలు చేశారు.కొందరు ఎంపీలు "ఎస్‌ఐఆర్‌ంఓట్ల చోరీ = ప్రజాస్వామ్యం కూనీ" అనే బ్యానర్లు పట్టుకుని నిరసన తెలిపారు. ఈసీ, బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వంతో కలిసి ఓట్ల చోరీకి పాల్పడిందంటూ ఆరోపణలు చేశారు. రాహుల్ గాంధీ గతంలో ఇలాంటి ఆరోపణలు చేయగా, వాటిని ఈసీ తిరస్కరించిన విషయం తెలిసిందే.జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి బిహార్ ఎస్‌ఐఆర్‌పై చర్చించాలని విపక్షాలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. దీనితో రెండు సభలు తరచూ వాయిదా పడుతూనే వస్తున్నాయి. కేవలం ఆపరేషన్ సిందూర్ పై కొంత మేర మాత్రమే చర్చ జరిగింది. మిగతా పార్లమెంట్ కార్యకలాపాలు అన్నీ స్తంభించి పోయాయి.

# అది వారికి పరిపాటే

**మొదటి పేజీ తరువాయి**

అమెరికా గడ్డపై నుంచి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ చేసిన అణు బెదిరింపులపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఇలాంటి అణు ప్రగల్భాలు పలకడం పాకిస్థాన్‌కు పరిపాటి అని, మిత్ర దేశం భూభాగం నుంచి ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం విచారకరమని సోమవారం భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలోని టంపా నగరంలో పాకిస్థానీ సంతతి ప్రజలతో జరిగిన ఒక సమావేశంలో అసిమ్ మునీర్ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. భవిష్యత్తులో భారత్‌తో యుద్ధం జరిగి, తమ దేశ మనుగడకే ముప్పు వాటిల్లితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. "మేము అణ్వస్త్ర దేశం. మేం మునిగిపోతున్నామని అనిపిస్తే, మాతో పాటు సగం ప్రపంచాన్ని తీసుకుపోతాం" అని మునీర్ హెచ్చరించినట్లు సమాచారం.ఈ వ్యాఖ్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది. "ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యల విషయంలో అంతర్జాతీయ సమాజం తన సొంత నిర్ధారణకు రాగలదు. ఉగ్రవాద గ్రూపులతో అంటకాగే పాకిస్థాన్ సైన్యం చేతిలో అణ్వాయుధాల నియంత్రణ, భద్రత ఎంత వరకు పటిష్టంగా ఉందనే దానిపై ఉన్న సందేహాలను ఈ వ్యాఖ్యలు మరింత బలపరుస్తున్నాయి" అని విదేశాంగ శాఖ తెలిపింది. ఇలాంటి అణు బ్లాక్‌మెయిల్‌కు లొంగే ప్రసక్తే లేదని, దేశ జాతీయ భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భారత్ స్పష్టం చేసింది.మరోవైపు, పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఒక బాధ్యతారహిత దేశమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అమెరికా మద్దతు లభించినప్పుడల్లా పాకిస్థాన్ సైన్యం తన అసలు స్వరూపాన్ని బయటపెడుతుందని, ఇది ఎప్పటినుంచో జరుగుతున్నదేనని వ్యాఖ్యానించాయి. పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యం లేదని, అంతా సైన్యం నియంత్రణలోనే ఉందని ఈ వ్యాఖ్యలు నిరూపిస్తున్నాయని, ఆ దేశంలోని అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే నిజమైన ప్రమాదం ఉందని ఆ వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి.సింధు నది జలాలపై భారత్ ఏదైనా ఆనకట్ట నిర్మిస్తే, దానిని పది క్షిపణులతో ధ్వంసం చేస్తామని కూడా మునీర్ హెచ్చరించారు. తమ వద్ద క్షిపణుల కొరత లేదని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

## ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





**తెలుగుజ్యోతి న్యూస్ ఆగష్టు 11:**

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి కాలనీ, రైల్ విహార్, పాపిరెడ్డి కాలనీ, సుదర్శన్ నగర్, భాగ్యలక్ష్మి నగర్, మారుతి నగర్, సెంట్రల్ పార్క్ ఫేస్ 2, శిల్ప గార్డెన్, వెంకటేశ్వర నగర్, క్యామ్లెట్ లే ఔట్, మసీదు బండ సి ఏం సి లే ఔట్, ఇందిరా నగర్ కాలనీలలో రూ. 15 కోట్ల 83 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం వెంకట్ రెడ్డి కాలనీ, రైల్ విహార్, పాపిరెడ్డి కాలనీ, సుదర్శన్ నగర్, భాగ్యలక్ష్మి నగర్, మారుతి నగర్, సెంట్రల్ పార్క్ ఫేస్ 2, శిల్ప గార్డెన్, వెంకటేశ్వర నగర్, క్యామ్లెట్ లే ఔట్, మసీదు బండ సి ఏం సి లే ఔట్, ఇందిరా నగర్ కాలనీలలో రూ. 15 కోట్ల 83 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని, మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పి ఏ సి చైర్మన్ గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కై గతంలో ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగినది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని , శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలిపారు.సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పి ఏ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పి ఏ సి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది.పాపిరెడ్డి కాలనీ ముఖద్వారం ప్రారంభించడం జరిగినది. కాలనీ కి చిరునామా గా ఉంటుంది అని, కాలనీ వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, శేరిలింగంపల్లి డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పి ఏ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.పైన పేర్కొన్న సీసీరోడ్ల నిర్మాణం పనులకు, వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శివుడి దర్శనానికి వెళ్తుండగా విషాదం.. లోయలో పడిన భక్తుల వాహనం.. ఏడుగురి మృతి

మహారాష్ట్రలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భక్తులతో వెళ్తున్న ఒక పికప్ ట్రక్కు అదుపుతప్పి లోయలో పడటంతో ఏడుగురు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో చిన్నారులతో సహా పలువురు తీవ్రంగా గాయపడ్డారు.వివరాల్లోకి వెళితే.. పుణె జిల్లాలోని ఖేడ్ తాలూకా పరిధిలో ఉన్న పాపల్‌వాడి గ్రామానికి చెందిన పలువురు భక్తులు కుందేశ్వర్ శివాలయంలో దర్శనం కోసం పికప్ ట్రక్కులో బయలుదేరారు. ఘాట్ రోడ్డులో ప్రయాణిస్తుండగా వాహనం అకస్మాత్తుగా అదుపుతప్పి బోల్తా పడింది. అనంతరం దాదాపు 25 నుంచి 30 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడుగురు మహిళా భక్తులు దుర్మరణం పాలయ్యారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు, అత్యవసర సేవల బృందాలు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను పైత్‌లోని గ్రామీణ ఆసుపత్రితో పాటు సమీపంలోని ఇతర వైద్యశాలలకు తరలించాయి. ఈ ప్రమాదంలో సుమారు 25 నుంచి 35 మంది వరకు గాయపడినట్లు పింప్రి-చించ్‌వాడ్ డీసీపీ శివాజీ పవార్ తెలిపారు. గాయపడిన వారిలో మహిళలు, చిన్నారులు ఉన్నారని, కొందరి పరిస్థితి విషమంగా ఉందని ఆయన వివరించారు.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి, పరిహారం ప్రకటన**

పుణె ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున ఎక్స్ గ్రేషియా అందిస్తామని ప్రకటించారు. ఈ ఘటనపై ఖేడ్ పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

www.telugujyothinews.com R NO.TS - 09 - 0116198
@telugujyothinews
తెలుగు జ్యోతి
జాతీయ దిన ప్రతిక
అనుక్షణం జనం కోసం

# భార్గవి పిళ్ళై పాటల హోరుతో మార్మోగిన అపర్ణ నియో మాల్

**తెలుగుజ్యోతి న్యూస్, శేరిలింగంపల్లి ఆగస్టు 11:**
నల్లగడ్ల అపర్ణ నియో మాల్‌లో జరుగుతున్న నీస్ షాపింగ్ ఫెస్టివల్లో తొలిసారిగా ఒక సెలబ్రిటీ కార్యక్రమం జరిగింది. ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ భార్గవి పిళ్ళై తన పాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ఆమె లైవ్ పర్ఫార్మెన్స్ చూడటానికి వచ్చిన వందలాది మంది అభిమానులతో మాల్ మొత్తం సందడిగా మారిపోయింది. పాటలు, డ్యాన్స్‌లతో షాపింగ్ ఫెస్టివల్ మరింత కళను సంతరించుకుంది.ఆగస్టు 17 వరకు జరిగే ఈ ఫెస్టివల్‌లో షాపింగ్ చేసేవారికి బంపర్ ఆఫర్లు, లక్కీ డ్రాలు ఉన్నాయి. ?1,000 అంతకంటే ఎక్కువ షాపింగ్ చేసినవాళ్లు లక్కీ డ్రాలో పాల్గొనవచ్చు. ఇక ముందు కూడా ఈ షాపింగ్ ఫెస్టివల్‌లో






ఎన్నో ఆసక్తికరమైన కార్యక్రమాలు జరగనున్నాయి. ఆగస్టు 14-15 తేదీల్లో జానపద నృత్యాల ఫెస్టివల్ (ఫోక్ డాన్స్ ఫస్ట్), ఆగస్టు 16న అద్భుతమైన శాండ్ ఆర్ట్ ప్రదర్శన (సండ్ ఆర్ట్ పెర్ఫార్మన్స్) వంటివి ఈ ఈవెంట్లలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈసారి సిటీలో జరుగుతున్న అత్యంత డైనమిక్ షాపింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ ఈవెంట్‌గా ఇది నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**తెలుగు జ్యోతి న్యూస్,ఆగస్టు 11 కూకట్పల్లి ప్రతినిధి (ఎస్ఎం కుమార్)**
జాతీయ నులిపురుగుల నిర్మూలన దినో త్సవం సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రభు త్వ పాఠశాలలో 1 నుండి 19 సంవత్స రాల వయస్సు ఉ న్న పిల్లలకు నులి పురు గులు నివారణ కొరకు ఉచిత మందులను డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా ఎల్లమ్మబండ ప్రభు త్వ హాస్పిటల్ డాక్టర్ల ఆధ్వర్యంలో అందిం చడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరే టర్ డాక్టర్లు మాట్లాడుతూ నులి పురుగు లు చాలా ప్రమాదకరమైనవి,పిల్లలు అప రి శుభ్రమైన ప్రదేశాల్లో ఎక్కువగా ఆటలు ఆడటం,మల విసర్జన ద్వారా నులిపురు గులు వ్యాప్తిచెందే అవకాశాలున్నాయని అన్నారు.ఈ నులిపురుగుల బారిన పడ కుండా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవడమే ఉత్త మం అన్నారు.అలాగే భోజనం చేసే ముందు తప్పకుండా చేతులు శుభ్రంగా కడుక్కోవాలి పరిశు భ్రమైననీటిని తాగా లి అని అన్నారు. పిల్లలందరూ వైద్య నిపుణులు మరియు ఉపాధ్యాయులు చెప్పినవి శ్రద్ధ గా విని ఆరోగ్యంగా ఉండ లని తెలియచేసారు.కార్యక్రమంలో నాయకులు సమ్మా రెడ్డి,పోశెట్టిగౌడ్,గుడ్ల శ్రీనివాస్,డాక్టర్లు డి.మౌనిక, సుజిలీల,కృష్ణవేణి,సంతోషి,రాజ్య లక్ష్మి,శిశిరేఖ,పాఠశాల ఉపాధ్యా యులు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




# సెయింట్ ఆంథోనీ విద్యాసంస్థ గుర్తింపును రద్దు చేయాలి - సిపిఐ డిమాండ్

**తెలుగు జ్యోతి న్యూస్, సంగారెడ్డి ఆగస్టు 11:**
సంగారెడ్డి శాంతినగర్‌లోని సెయింట్ ఆంథోనీ విద్యాసంస్థ గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఐ పార్టీ నాయకులు సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద ఏవో ఆంథోనీ దయాన్సీయోకు వినతిపత్రం అందజేశారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యం.ఏ. రెహమాన్ మాట్లాడుతూ గత 4-8-2025న ఆ విద్యాసంస్థలో 10 సంవత్సరాల చిన్నారిపై ఇంగ్లీష్ టీచర్ వినయ్‌కుమార్ అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటన చోటుచేసుకుందని తెలిపారు. అతడిపై నిర్భయ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్నప్పటికీ, యాజమాన్యం తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఇవి పునరావృతమవుతున్నాయని ఆరోపించారు.“విద్యార్థుల తల్లిదండ్రులు యాజమాన్యాన్ని నమ్మి లక్షల రూపాయలు ఫీజులు చెల్లిస్తున్నా, వారి భద్రత పట్ల నిర్లక్ష్యం చూపడం బాధాకరం. సంఘటన జరిగి వారం రోజులైనా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల, విద్యాసంస్థ%-%అధికారుల మధ్య అనుబంధం ఉన్నట్టుగా కనిపిస్తోంది”



అని రెహమాన్ విమర్శించారు.జిల్లా స్థాయి ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, లేదంటే విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, పాండు, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# బీపీ మండల్ జయంతి ఉత్సవ కార్యక్రమంలోఎంబీసీ చైర్మన్ జెరిపేట్ జైపాల్

**తెలంగాణ రాష్ట్ర బీసీ వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బిపి మండల్ జయంతి వారోత్సవాలు.**

**తెలుగుజ్యోతి న్యూస్, శేరిలింగంపల్లి ఆగస్టు 11:**
మండల్ కమిషన్ చైర్మన్ బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి ఉత్సవాల సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు సీనియర్ ఎంబీసీ చైర్మన్ జైపాల్ ద్వారా బీపీ మండల్ చిత్రపటానికిఘనంగా నివాళులు అర్పించారు. బిపి మండల్ జయంతి వారోత్సవాలు జరుపుకుంటున్న క్రమంలో లింగంపల్లి బీసీ కార్యాలయం ఎంబిసి చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెరిపేట్ జైపాల్ బి పి మండల్ చిత్రపటానికి పూలమాలతో పూలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు మరియు తెలంగాణ అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ బృందం కూడా పూలదండతో పూలతో సత్కరించి గొప్పగా నివాళు లర్పించారు బిపి మండల్ జిందాబాద్ బీపీ మండల్ అమర్హై హై బిపి మండల్ ఆశయాలను సాధిస్తాం బీపీ మండల్ యొక్క 40 సిఫారసులను సరైన మార్గం ప్రకారం పార్లమెంట్ ద్వారా అమలు చేయాలి అని నినాదాలతో జయంతి ఉత్సవాలు జరుపుకుంటూ సంతోషంతో నివాళులర్పించారు. బేరీ రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ముఖ్యంగా బిపి మండల్ గారి 40 సిఫార్సులను వెంటనే అమలు చేయాలని రాజకీయ ఆర్థిక సామాజిక న్యాయం కొరకు రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది పేదరిక నిర్మూలనలో భాగంగా బీసీలందరి యొక్క ఓట్లతో అధికారం సాధించాలని భారత సమాజంలో ధనవంతులు నిరుపేదల మధ్య అంతరాళ్లు పెరిగిపోయినందున బీసీలకు ఎస్సీ ఎస్టీ మైనారిటీ అందరికీ పేదరిక నిర్మూలన సమస్యను దూరం చేసుకోవటానికి పోరాటమే ఏకైక మార్గం మరియు అందరు ఏకమై గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు రాజకీయఅధికారం సాధించుకొని ప్రణాళిక ద్వారా అన్ని సమస్యలు ముఖ్యంగా విద్య ఉద్యోగం ఉపాధి వైద్యం మరియు అన్ని రకాల బీసీలు అభివృద్ధి చెందుటకు పోరాటం చేయాలి ఉద్యమంతో అధికారం సాధించాలి అప్పుడే మన సమస్యలు తీరగలవని పేర్కొన్నారు . ఎంబీసీ చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడమే కాకుండా బీసీల సంక్షేమానికి పాటుపడుతుందని పేర్కొన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అగ్రవర్ణ ముఖ్యమంత్రి నిర్ణయాలతో అధికారం తీసుకొని బీసీల సంక్షేమం దృష్ట్యా అన్ని విధాల బీసీలకు సాహాయం చేస్తున్నారని ఈ మధ్యనే శ్రీహరి కి మంత్రి పదవి కూడా ఇవ్వడం జరిగింది. బీసీలకు ఎలాంటి అన్యాయం జరిగిన మా వద్దకు రండి నేను అన్ని విధాల మీకు సహాయం చేస్తాను నా పరిస్థితి దాటి ఉంటే ముఖ్యమంత్రిని కలిసి చర్చించి బీసీల సమస్యలు తీరుస్తానని జయపాల్ చెప్పడం జరిగింది ముఖ్యంగా ఎన్నికల్లో సర్పంచులు ఎంపిటిసి జెడ్పిటిసిలు ఎక్కువగా గెలవటానికి ఆస్కారం ఉంది కాబట్టి పోటీ చేసి గెలవాలని సూచించడం జరిగింది.



ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి ఢిల్లీ వరకు అన్ని విధాల బీసీలకు అన్యాయం జరుగుతూనే ఉంది వార్డు మెంబర్ నుండి ఎంపీ వరకు మనం ఏకమై ఓటువేసుకుంటే మనదే అధికారం అవుతుంది పార్లమెంట్ లోనూ అసెంబ్లీలోను సత్తా చాటాలనిగ్రామీణ ప్రాంతం నుండి కార్పొరేషన్ లోను కార్పొరేటర్లను గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు ముఖ్యంగా బీసీలకు జరుగుతున్న అన్యాయం రాజకీయ సామాజిక ఆర్థిక ఫలాలు మనం పొందటానికి ఉద్యమం చేయక తప్ప దు బీసీలు ఏకమై ఎస్సీ ఎస్టీ మైనారిటీష్లను కలుపుకొని పోరాటం చేసి అధికారం సాధించాలని పిలుపునిచ్చారు ఇందులో భాగంగా బీసీలందరూ సంఘాలు కులాలు అందరూ కలిసి ఉద్యమానికి అందరూ సహకరించి బలోపేతం చేయాలని పేర్కొనడం జరిగింది ఈ సమావేశంలో ఎంబీసీ చైర్మన్ జైపాల్ తో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్. కె. సాయన్న ముదిరాజ్ శేరిలింగంపల్లి సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి బి కృష్ణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, శ్రీరామ్ సైదులు శేర్లింగంపల్లి మహిళా అధ్యక్షురాలు లలిత రాణి కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు విజయలక్ష్మి ఎంఐజి అధ్యక్షురాలు సంగమ్మ , మహిళలు అభిమానులు అందరు పాల్గొని బిపి మండల్ చిత్రపటానికి దండలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్: ఆగస్టు 11**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోని కీలక నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13, 14వ డివిజన్ కొలన్ నారాయణ రెడ్డి కాలనీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు వెంకట రమణారెడ్డి జెట్టి, నరేష్ నల్లూరి, శ్రీనివాస రెడ్డి చిర్ర మిత్రబృందంతో కలిసి కాంగ్రెస్‌లో అడుగుపెట్టారు.ఈ కార్యక్రమం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, ఎన్ ఎం సి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఉపేందర్ ముసిని, అప్పారావు గరికిపాటి, పురుషోత్తం కలిమెల, శ్రీనివాస రెడ్డి పింగళి, వెంకటరామి రెడ్డి జెట్టి, రవీందర్ రెడ్డి జెట్టి, నాగరాజు కల్లె తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్‌లో చేరిన వారిలో మొత్తం 50 మందికి పైగా ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉండగా, ఈ చేరికలతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పార్టీ బలం మరింతగా పెరిగింది.కార్యక్రమంలో ఎన్ ఎం సి జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు ఇందిరా కడియాల, యశోద, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# సాధు ప్రతాపరెడ్డి టీంకి అభినందనలు తెలిపిన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ కేపీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**తెలుగు జ్యోతి న్యూస్,ఆగస్టు 11 కూకట్పల్లి ప్రతినిధి(ఎస్ఎం కుమార్)**
కూకట్పల్లి 115 బాలాజీ నగర్ డివిజన్లో జరిగిన ఏపీహెచ్బి న్యూ బాలాజీ నగర్ అసోసియేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్యానల్ ఘన విజయం సాధించింది.32 సంవత్స రాల చరిత్రను తిరగ రాసిన కాంగ్రెస్ జెండా మళ్లీ తిరిగి కాంగ్రెస్ జెండా రెపరెప లాడింది.ఫలించిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీఇన్చార్జి బండి రమేష్, సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి మ చాణిక్యంగత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నిక చెంపపెట్టు.ఏం పీకారని ప్రశ్నిస్తున్న అక్కడ లోకల్ బిఆర్ఎస్ నాయకులకు అక్కడ బిఆర్ ఎస్ జెండా లోకల్ ప్రజలు పీకేశారుఒక మాజీ మంత్రి, ప్రస్తుత బిఆర్ఎస్ ఎమ్మెల్యే నిరంతరాయంగా బిఆర్ఎస్ ప్యానల్ గెలుపు కోసం కృషి చేసి విఫల మయ్యారు.వారి కంచుకోట బద్దలైంది.టిఆర్ఎస్ అవును ప్యానల్ విజయం అనుకున్న ఈ పోటీలో కనివిని ఎరిగిన రీతిలో ఘనవి జయం సాధించిన కాంగ్రెస్రానున్న జిహెచ్ఎంసి కార్పొరేటర్ ఎన్నికల్లో తొమ్మిదికి తొమ్మిది స్థానాలు కైవసం చేసుకోనున్న కూకట్పల్లి కాంగ్రెస్సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్న టిఆర్ఎస్కు ఈ ఎన్నిక చెంప పెట్టువంటిది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పనితనా నికి నిదర్శనం ఈ ఎన్నిక. ప్రజల స్వేచ్ఛ స్వతంత్రాలు సంక్షేమం అభివృద్ధి కోరుకుంటున్నారు.సాధు ప్రతాపరెడ్డి టీంకి అభినందనలు తెలియజేసిన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్
ఫోటో నెంబర్ 2 లో..

www.telugujyothinews.com
R NO.TS - 09 - 0116198
@telugujyothinews
తెలుగు జ్యోతి
జాతీయ దిన ప్రతిక
అనుక్షణం జనం కోసం



# బెట్టింగ్ యాప్ కేసు



బెట్టింగ్ యాప్ కేసు విచారణలో భాగంగా నేడు ఈడీ ముందు విచారణకు హాజరయ్యాడు నటుడు దగ్గుబాటి రానా . ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని నటుడు ప్రకాశ్ రాజ్‌తో పాటు విజయ్ దేవరకొండ రానా,పలువురు నటులకు ఈడీ అధికారులు నోటీసులు పంపింది. ఈ నోటీసులలో భాగంగా ఇప్పటికే ప్రకాశ్ రాజ్‌తో పాటు విజయ్ దేవరకొండ ఈడీ ముందు విచారణకు హాజరయ్యారు. ఇక ఈ విచారణలో భాగంగా తాజాగా రానా కూడా హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఉన్న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు.తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు పలువురు సినీ సెలబ్రిటీలపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ యాప్‌ల ప్రమోషన్ ద్వారా పెద్ద ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్‌ల ప్రచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నటులకు ఈడీ నోటీసులు జారీ చేసింది.

# యదార్ధ సంఘటనల 'ఏలుమలై'



యదార్ధ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రం 'ఏలుమలై'. హీరోయిన్ రక్షిత సోదరుడు రాన్నా హీరోగా పరిచయం అవుతున్నారు. ప్రియాంక ఆచార్, జగపతిబాబు ప్రధానపాత్రధారులు. పునీత్ రంగస్వామి దర్శకుడు. తరుణ్ కిశోర్ సుధీర్ నిర్మాత. త్వరలో సినిమా విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఈ సినిమా నుంచి భావోద్వేగపూరితమైన గీతాన్ని మేకర్స్ విడుదల చేశారు.'కాపాడు దేవా..' అంటూ సాగే ఈ పాటను కాసర్ల శ్యామ్ రాయగా డి.ఇమ్మాన్ స్వరపరిచారు. మంగ్లీ ఆలపించారు. ఓ ప్రేమ జంట విడిపోయే క్షణాలను ఈ పాట ఆవిష్కరిస్తుంది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో ఏకకాలంలో విడుదల కానున్న ఈ చిత్రంలో నాగభరణ, కిశోర్‌కుమార్, సర్దార్ సత్య తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: అద్వైత గురుమూర్తి, నిర్మాణం: తరుణ్ సుధీర్ క్రియేషన్స్, డీఈ ఆర్ట్ స్టూడియోస్.

# నా తొలి అభిమాని ఇతనే అంటూ

## స్టేజ్‌పై అందరికి పరిచయం చేసిన జూనియర్ ఎన్టీఆర్




జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'వార్ 2' సినిమా ఆగస్ట్ 14న భారీ ఎత్తున విడుదలయ్యేందుకు సిద్ధమైంది. ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు మూవీపై భారీ అంచనాలు పెంచాయి. ఇక ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమం నిర్వహించగా, ఇది గ్రాండ్ సక్సెస్ అయింది. తారక్, హృతిక్ లతో పాటుగా త్రివిక్రమ్ శ్రీనివాస్, నాగవంశీ, దిల్ రాజు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు.అయితే ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ తన స్పీచ్‌తో ఆకట్టుకోవడమే కాకుండా తన తొలి అభిమానిని పరిచయం చేయడం విశేషం.25 ఏళ్ళ క్రితం నిన్ను చూడాలని సినిమాతో నా కెరీర్ మొదలు పెట్టాను. కీర్తిశేషులు రామోజీరావు గారు నన్ను ఆయన బ్యానర్ లో ఇంట్రడ్యూస్ చేశారు. అయితే నా తొలి మూవీ ఓపెనింగ్ ఫంక్షన్‌కి వెళ్లినప్పుడు నా పక్కన మా అమ్మ, నాన్న తప్ప ఎవరు లేరు. అసలు అక్కడ ఏం జరుగుతుందో కూడా తెలియదు.

అయితే నా మొదటి అభిమాని ముజీబ్ ఇక్కడే ఎక్కడో ఉంటాడు. నా మొదటి సినిమా ప్రారంభం అయినప్పుడు మెహదీపట్నంలో ఉన్న ఇంట్లో ఉండేవాడిని. అక్కడే రెంట్ ఆఫీస్ తీసుకున్నాను. అప్పుడు ముజీబ్ నా ఆఫీస్ కి వచ్చి నా ఫ్యాన్ అన్నాడు. నేనంటే పడి చచ్చిపోతా అని చెప్పడంతో షాక్ అయ్యాను.నా సినిమా ఒక్కటి కూడా రిలీజ్ కాలేదు.నాకు అప్పుడే ఫ్యాన్ ఏంటి అని అనుకున్నాను. ఇక నుండి నేను మీతోనే ఉంటానని ముజీబ్ అన్నాడు. అప్పటి నుండి నాతోనే ఉన్నాడు. అలా ముజీబ్ తర్వాత ప్రేమని పంచే చాలా మంది అభిమానులు వచ్చారు. 25 ఏళ్లలో నాతో కలిసి ఎంతో మంది వచ్చారు.నా మీద ప్రేమని పంచుకున్నారు అని ఎన్టీఆర్ చాలా ఎమోషనల్‌గా చెప్పుకొచ్చాడు. వార్ 2 ఈవెంట్ వేదికగా ఎన్టీఆర్ తన తొలి అభిమానిని పరిచయం చేయడం ఆసక్తికరంగా మారింది. ఇక ఈ కార్యక్రమంలో హృతిక్ రోషన్, దర్శకుడు అయాన్ ముఖర్జీ, నిర్మాత ఆదిత్య చోప్రాలతో పాటుగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేసిన సూర్యదేవర నాగవంశీకి కూడా థ్యాంక్స్ చెప్పారు ఎన్టీఆర్.

# 'పరదా'లో

## అనుపమ 2.0ని చూస్తారు..

పురుషాధిపత్యంపై విసిగిపోయిన ఓ అమ్మాయి ధైర్యంగా తీసుకున్న నిర్ణయమే ప్రధానాంశంగా రూపొందిన చిత్రం 'పరదా'. అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్ర పోషించిన ఈ చిత్రంలో దర్శన రాజేంద్రన్, సంగీత, రాగ్ మయూర్ కీలక పాత్రలు పోషించారు. ప్రవీణ్ కంద్రేగుల దర్శకుడు. శ్రీనివాసులు పి.వి, శ్రీధర్ మక్కువ, విజయ్ డొంకడ నిర్మాతలు. ఈ నెల 22న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు.హీరో రామ్ పోతినేని ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి, చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. అందర్నీ ఆలోచింపజేసే, ఆనందింపజేసే సినిమా 'పరదా' అని కథానాయిక అనుపమ పరమేశ్వరన్ చెప్పారు. ఈ సినిమాలో అనుపమ 2.0ని చూడబోతున్నామని, తను అంత అద్భుతంగా నటించిందని నిర్మాత విజయ్ తెలిపారు. ఇది బిగ్ స్కేల్‌తో తీసిన ప్రాపర్ కమర్షియల్ సినిమా అని, ఈ మంచి ప్రయత్నానికి ఆర్థికంగా కూడా విజయాన్నిస్తే.. ఇలాంటి మంచి కథలు మరిన్ని వస్తాయని దర్శకుడు ఆకాంక్షించారు. మరో నిర్మాత శ్రీధర్ కూడా మాట్లాడారు.



# బీచ్‌లో హాట్‌గా, స్టైలిష్‌గా డీజే టిల్లు భామ

## ఇంతకీ ఎక్కడికెళ్లిందబ్బా..?



ఇంతకీ ఈ బ్యూటీ ఎక్కడికెళ్లిందనే కదా మీ డౌటు. ప్రపంచ ప్రఖ్యాత పర్యాటక ప్రదేశం మాల్దీవులకు వెళ్లింది నేహాశెట్టి. బీచ్‌లో బికినీలో ఓ వైపు ఎంజాయ్ చేస్తూనే.. మరోవైపు స్టైలిష్ అవుట్‌ఫిట్స్‌లో మెరిసింది. ఇప్పుడీ స్టిల్స్, వీడియోలు నెట్టింట రౌండప్ చేస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి తర్వాత మరే సినిమాకు సైన్ చేయలేదు.డీజే టిల్లు సినిమాలో రాధికా పాత్రతో సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసింది నేహా శెట్టి. ఈ సినిమాతో సూపర్ పాపులారిటీ సంపాదించుకున్న నేహాశెట్టి చివరగా విశ్వక్ సేన్ నటించిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రంలో నటించింది. కాగా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌ను పక్కన పెట్టేసి సరదాగా షికారు చేసే పనిలో పడింది టిల్లు భామ. సముద్ర తీరంలో విహరిస్తూ బీచ్ అందాలను ఆస్వాదిస్తూ సేద తీరుతుంది.

PUBLISHED,EDITED OWNED BY : DUVVALA SHEKAR YADAV ,REGD BY GOVT OF INDIA TS - 09 - 0116198 UNDER INFORMATION SERVICE ACTIVITIES OPERATION OF OTHER WEBSITES THAT ACT AS PORTALS TO THAE INTERNET ,SUCH MEDIA SITES PROVIDING PERIODICALLY UP DATED CONTENT.
ADDRESS # PLOT NO. 427,H NO 6-1-4 ,PRASHANTH NAGAR,MIYAPUR,HYDERABAD 500049.PH NO : 9700959506,9701222628,
GMAIL ID : telugujyothinews14gmail.com